# కర్పూరీ ఠాకూర్ ఎవరి వల్ల ప్రభావితుడయ్యాడు?

**అక్టోబర్ 27 తరువాయి...**

**18. రాణి చెన్నమ్మ, బ్రిటిష్ ఇండియా సమయంలో ఏ తిరుగుబాటుతో సంబంధం కలిగి ఉంది?**
ఎ) అహోమ్ తిరుగుబాటు
బి) పైకా తిరుగుబాటు
సి) కిట్టూరు తిరుగుబాటు
డి) పబ్నా తిరుగుబాటు **సమాధానం: (సి)**

**వివరణ:** రాణి చెన్నమ్మ
- చెన్నమ్మ 1778లో కర్ణాటకలోని ప్రస్తుత బెలగావి జిల్లా కగటిలో జన్మించింది.
- ఆమె 1816 వరకు కట్టూరు ప్రావిన్స్‌ను పాలించిన కిట్టూరు రాజా మల్లసర్జాను వివాహం చేసుకుంది.
- మల్లసర్జా మరణం తరువాత అతని పెద్ద కుమారుడు శివలింగరుద సర్జా సింహాసనాన్ని అధిష్టించాడు.
- 1824లో తన మరణానికి ముందు, శివలింగ రుద వారసుడిగా శివలింగప్పను తన కుమారుడిగా దత్తత తీసుకున్నాడు.
- అయినప్పటికీ బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ శివ లింగప్పను రాజ్య వారసుడిగా గుర్తించడానికి నిరాకరించింది.

**కిట్టూరు తిరుగుబాటు**
- ధార్వాడ్‌లోని బ్రిటిష్ అధికారి జాన్ ఠాకే 1824లో కిట్టూరు పై దాడిని ప్రారంభించాడు.
- రాణి చెన్నమ్మ నాయకత్వంలో కిట్టూరు సైన్యం ప్రతీకారం తీర్చుకుంది. ఠాకే చంపబడ్డాడు. రాణి చెన్నమ్మ విజేతగా నిలిచింది.
- అయినప్పటికీ బ్రిటిష్ సైన్యం మళ్లీ కిట్టూరు కోటపై దాడి చేసి దాన్ని స్వాధీనం చేసుకుంది. రాణి చెన్నమ్మ, ఆమె కుటుంబాన్ని బైల్‌హోంగల్ కోటలోని జైలులో బంధించారు. అక్కడే ఆమె 1829లో మరణించింది.

**19. మహ్మద్ కులీ కుతుబ్ షా కు సంబంధించి సరైనది ఏది/ఏవి?**
1. మూసీ నది ఒడ్డున హైదరాబాద్ నగరాన్ని స్థాపించాడు
2. హైదరాబాద్‌లో గోల్కొండ కోటను నిర్మించాడు
సరైన సమాధానాన్ని ఎంచుకోండి.
ఎ) 1 బి) 2
సి) 1, 2 డి) 1, 2 కాదు
**సమాధానం: (ఎ)**

**వివరణ:** స్టేట్‌మెంట్-1 సరైనది, స్టేట్‌మెంట్-2 సరైనది కాదు.

**మహ్మద్ కులీ కుతుబ్ షా**
- మహ్మద్ కులీ కుతుబ్ షా గోల్కొండ కుతుబ్ షాహీ రాజవంశ ఐదో సుల్తాన్.
- అతను 1590లో మూసీ నది ఒడ్డున హైదరాబాద్ నగరాన్ని స్థాపించి చార్మినార్‌ను నిర్మించాడు.
- అతని పాలనలో రాజవంశం భౌతిక, సాంస్కృతిక రంగాల్లో అత్యున్నత స్థాయికి చేరుకుంది.

**గోల్కొండ కోట**
- గోల్కొండ కోటను నిజానికి 11వ శతాబ్దంలో కాకతీయ పాలకుడు ప్రతాపరుద్రుడు మట్టి గోడలతో నిర్మించాడు.
- ఇది మొదటి బహమనీ-విజయనగర యుద్ధంలో, బహమనీ సుల్తాన్ మహమ్మద్ షా I పాలనలో, ముసునూరి నాయకుల నుంచి బహమనీ రాజులకు అప్పగించబడింది.
- సుల్తాన్ మహమూద్ షా మరణం తరువాత సుల్తానేట్ విచ్ఛిన్నమైంది. బహమనీ రాజులు హైదరాబాద్ గవర్నర్‌గా నియమించిన సుల్తాన్ కులీ నగరాన్ని పటిష్టం చేసి గోల్కొండను సుల్తానేట్ రాజధానిగా మార్చాడు.

**20. కింది వాటిలో భారతదేశంలోని ఏకైక మిశ్రమ ప్రపంచ వారసత్వ ప్రదేశం ఏది?**
ఎ) పశ్చిమ కనుమలు
బి) కజిరంగా నేషనల్ పార్క్
సి) కాంచన్‌జంగా నేషనల్ పార్క్
డి) ధోలవీర: హరప్పా నగరం
**సమాధానం: (సి)**

**వివరణ:** ప్రపంచ వారసత్వ ప్రదేశాలు:
- ప్రపంచ వారసత్వ ప్రదేశాలు యునెస్కో (యునైటెడ్ నేషన్స్ ఎడ్యుకేషనల్, సైంటిఫిక్ అండ్ కల్చరల్ ఆర్గనైజేషన్) గుర్తించిన ల్యాండ్ మార్క్‌లు లేదా ప్రాంతాలు. ఇవి సాంస్కృతిక, చారిత్రక, శాస్త్రీయ లేదా ఇతర రకాల మాన వాళికి అత్యుత్తమ విలువను కలిగి ఉంటాయి.
- ఇది 1972 వరల్డ్ హెరిటేజ్ కన్వెన్షన్ నుంచి ఆదేశాన్ని పొందింది.
- **ప్రమాణాలు:** సైట్‌లు వ్యక్తిగత దేశాల ద్వారా నామినేట్ అవుతాయి. నిర్దిష్ట ప్రమాణాల ఆధారంగా ప్రపంచ వారసత్వ కమిటీ ద్వారా మూల్యాంకనం చేస్తారు.
- ఈ ప్రమాణాలు సాంస్కృతిక ప్రాముఖ్యత, నిర్మాణ విశిష్టత, చారిత్రక ప్రాముఖ్యత, పర్యావరణ వైవిధ్యం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటాయి.
- అసాధారణమైన సార్వత్రిక విలువ కలిగినవిగా భావించే సైట్‌లు ప్రపంచ వారసత్వ జాబితాలో లిఖించబడ్డాయి.

**ప్రపంచ వారసత్వ ప్రదేశాల రకాలు**
- **సాంస్కృతికం:** చారిత్రక భవనాలు, ముఖ్యమైన పురావస్తు ప్రదేశాలు, స్మారక శిల్పం లేదా పెయింటింగ్‌ను కలిగి ఉంటాయి.
- **సహజం:** సహజ దృగ్విషయాలను కలిగి ఉన్న సహజ ప్రాంతాలకు పరిమితం చేయబడింది.
- **మిశ్రమ:** సాంస్కృతిక, సహజ ప్రాముఖ్యత రెండింటినీ కలిగి ఉండే సైట్‌లు.
- ప్రస్తుతం దేశంలో 42 ప్రపంచ వారసత్వ ప్రదేశాలు ఉన్నాయి. వాటిలో 34 సాంస్కృతిక ప్రదేశాలు, ఏడు సహజ ప్రదేశాలు, ఒక మిశ్రమ ప్రదేశం.
- సిక్కింలో ఉన్న కాంచన్‌జంగా నేషనల్ పార్క్ దేశంలోని ఏకైక మిశ్రమ ప్రపంచ వారసత్వ ప్రదేశం. 2016లో దీనికి గుర్తింపు వచ్చింది.

**21. 'కర్పూరీ ఠాకూర్'కు సంబంధించి కింది ప్రకటనలను పరిగణించండి.**
1. అతను ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ సభ్యుడు
2. బెంగాల్ విభజన (1905) సమస్యను పరిష్కరించడంలో ఆయన ప్రధాన పాత్ర పోషించాడు
**పై స్టేట్‌మెంట్లలో సరైనది/సరైనవి?**
ఎ) 1 బి) 2
సి) 1, 2 డి) 1, 2 కాదు
**సమాధానం: ఎ)**

**వివరణ:** కర్పూరీ ఠాకూర్ (24 జనవరి, 1924 - 17 ఫిబ్రవరి, 1988) రాజకీయ నాయకుడు. రెండు పర్యాయాలు బీహార్ ముఖ్యమంత్రిగా పని చేశారు. (మొదట 1970, డిసెంబర్ నుంచి 1971, జూన్ వరకు, తర్వాత 1977, జూన్ నుంచి 1979, ఏప్రిల్ వరకు.)
- అతను జన్ నాయక్ (ప్రజా నాయకుడు)గా ప్రసిద్ధి చెందాడు. అతని మరణానంతరం 2024, జనవరి 26న భారత ప్రభుత్వం భారత రత్నను ప్రదానం చేసింది. ఈ విషయాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 2024, జనవరి 23న ప్రకటించారు.
- భారత ప్రభుత్వం కర్పూరీ ఠాకూర్ 100వ జయంతి సందర్భంగా 'భారతరత్న'ను ప్రదానం చేసింది.

**స్టేట్‌మెంట్-1 సరైనది**
- కర్పూరీ ఠాకూర్ మహాత్మా గాంధీ, సత్యనారాయణ సిన్హాను చూసి ప్రభావితమయ్యాడు.
- వారు తన పాఠశాల రోజుల్లోనే దేశంలోని పురాతన విద్యార్థి సంస్థ అయిన ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్‌లో చేరారు.
- భారతీయ జాతీయవాద ఆలోచనతో ప్రేరణ పొంది తన గ్రాడ్యుయేషన్ చదువును విడిచిపెట్టి క్విట్ ఇండియా ఉద్యమంలో చేరారు.

**స్టేట్‌మెంట్-2 సరైనది కాదు**
- కర్పూరీ ఠాకూర్ 1924, జనవరి 24న బీహార్‌లోని సమస్తిపూర్ జిల్లాలోని పితౌంజియా గ్రామంలో జన్మించారు. ఈ గ్రామాన్ని ఇప్పుడు 'కర్పూరీ గ్రామం' అని పిలుస్తారు.
- కర్పూరీ ఠాకూర్ పుట్టక ముందే లార్డ్ కర్జన్ 1905లో బెంగాల్ విభజనను ప్రకటించారు.

**22. సోమనాథ్ ఆలయానికి సంబంధించి సరైనది?**
1. ఇది పశ్చిమ తీరంలో గుజరాత్‌లోని సౌరాష్ట్ర ప్రాంతంలో ఉంది
2. ఈ ఆలయం హిందూ దేవాలయ నిర్మాణాన్ని చాళుక్యుల శైలిలో నిర్మించారు.
**సరైన సమాధానాన్ని ఎంచుకోండి.**
ఎ) 1 బి) 2
సి) 1, 2 డి) 1, 2 కాదు
**సమాధానం: (సి)**

**వివరణ:** రెండు స్టేట్‌మెంట్లు సరైనవే.

**సోమనాథ్ ఆలయం గురించి..**
- ఇది పశ్చిమ తీరంలోని గుజరాత్ రాష్ట్రం, సౌరాష్ట్రలోని వెరావల్ సమీపంలో గల ప్రభాస్ పటాన్‌లో ఉంది.
- సోమనాథ్ అంటే సోమ ప్రభువు లేదా చంద్రుడు. ఈ ప్రదేశాన్ని ప్రభాస్ (వైభవ ప్రదేశం) అని కూడా పిలుస్తారు.
- సోమనాథ్ ఆలయం హిందువులకు జ్యోతిర్లింగ క్షేత్రం, పవిత్ర యాత్రా స్థలం (తీర్థం). గుజరాత్‌లోని ద్వారక, ఒడిశాలోని పూరీ, తమిళనాడులోని రామేశ్వరం, చిదంబరంతో పాటు దేశ సముద్ర తీరంలో ఉన్న ఐదు అత్యంత పవిత్ర స్థలాల్లో ఒకటి.
- ఇది శివుని పన్నెండు జ్యోతిర్లింగ క్షేత్రాల్లో మొదటిది (ఆది జ్యోతిర్లింగం) అని విశ్వసిస్తారు.
- మహ్మద్ ఘజనీ దాడి: 1026లో గుజరాత్ పశ్చిమ తీరంలో సౌరాష్ట్రలోని సోమనాథ్ ఆలయంపై చివరి ప్రధాన దాడి జరిగింది.
- అనేక మంది ముస్లిం ఆక్రమణదారులు, పోర్చుగీసులచే పదే పదే విధ్వంసం చేసిన తర్వాత గతంలో అనేకసార్లు పునర్నిర్మించారు.
- ప్రస్తుతం ఉన్న ఆలయం హిందూ దేవాలయ నిర్మాణాన్ని చాళుక్య శైలిలో పునర్నిర్మించారు. 1951, మే లో పూర్తి చేశారు.
- వల్లభాయ్ పటేల్ ద్వారా పునర్నిర్మాణం పూర్తయింది.

**అదనపు సమాచారం**
- శ్రీమద్భాగవతం ప్రకారం చంద్రుడు అత్రి మహర్షి, అనసూయల కుమారుడు. చంద్రుడు పదహారు కళలను కలిగి ఉంటాడు.

**వివరణాత్మక సమాధానాలతో**
**(అన్ని రకాల పోటీ పరీక్షలకు ఉపయుక్తం)**



- చంద్ర దేవుడు, బ్రహ్మదేవుని కుమారుడైన దక్ష ప్రజాపతి కుమార్తెల (27 మంది)ను వివాహం చేసుకున్నాడు. వైదిక జ్యోతిష్యశాస్త్రం ప్రకారం చంద్రుని ఈ 27 మంది భార్యలు, 27 నక్షత్రాలు (అశ్విని నుంచి రేవతి వరకు).
- దక్షుడు 27 మంది కుమార్తెలను చంద్ర దేవుడికి ఇచ్చి వివాహం చేసినప్పుడు 27 మంది కుమార్తెలను అందరినీ సమాన ప్రేమతో చూసు కుంటానని.. చంద్రుడు తన మామ దక్షుడికి వాగ్దానం చేశాడు.
- కానీ చంద్రుడు నాలుగో భార్య రోహిణిని ఎక్కువగా ఇష్టపడి ఆమెతో ఎక్కువ సమయం గడిపేవాడు. దీంతో విసుగు చెందిన మిగతా 26 మంది దక్షుడికి చంద్రుడిపై ఫిర్యాదు చేస్తారు. తన కూతుళ్ల ఫిర్యాదు విన్న తరువాత దక్షుడికి కోపం వస్తుంది. కాలం గడిచే కొద్దీ చంద్రుడు తన కాంతిని పూర్తిగా కోల్పోతాడు అని దక్షుడు శపిస్తాడు.
- చంద్రుడిని, దక్షుడు శపించిన తరువాత దక్షుని 26 మంది కుమార్తెలు చంద్ర దేవుడిని శిక్షించడం తమ ఉద్దేశం కాదని పశ్చాత్తాపపడ్డారు. ఆ శాపాన్ని వెనక్కి తీసుకొమ్మని ప్రాధేయపడతారు. కానీ ఒకసారి శాపం ఇచ్చిన తర్వాత దాన్ని తిరిగి వెనక్కి తీసుకోవడం సాధ్యం కాదు' అని.. క్షమించండి అని దక్షుడు అంటాడు. మరి పరిష్కారం ఏమిటని వేడుకోగా పరమ శివుడిని ప్రార్థిస్తే సహాయం లభించే అవకాశం ఉందని చెబుతాడు. అప్పుడు చంద్రుడు గుజరాత్‌లోని ప్రభాస్ పటాన్‌కి వెళ్లి ఒక శివలింగాన్ని ప్రతిష్టించి పరమ శివుడిని భక్తిశ్రద్ధలతో ప్రార్థించాడు. (ఈ శివలింగాన్నే సోమనాథ్ జ్యోతిర్లింగం అని కూడా అంటారు. సోముడు అంటే చంద్రుడు అని అర్థం)
- చంద్ర దేవుని భక్తిని చూసి శివుడు సంతోషించాడు. శివుడు చంద్ర దేవునితో.. నీ దుస్థితి పట్ల నాకు సానుభూతి ఉంది.. కాని దక్షుడు ఇచ్చిన శాపాన్ని నేను పూర్తిగా తొలగించే అవకాశం లేదు. కొంత మార్పు చేసే అవకాశం ఉంది అని చెబుతాడు.
- దక్షుడి శాపం ప్రకారం కొంత కాలం తర్వాత చంద్రుడు తన కాంతిని పూర్తిగా కోల్పోకుండా 15 రోజుల పాటు కాంతి దినదినమూ పెరగటమూ, మరో 15 రోజుల పాటు కాంతి క్షీణించటమూ జరుగుతుంది' అని వరం ఇచ్చి చంద్రుడికి ఉపశమనాన్ని కలిగిస్తాడు.
- అందువల్ల చంద్రుడు శుక్లపక్షంలో 15 రోజుల పాటు ప్రకాశవంతంగా పెరుగుతాడు. కృష్ణపక్షంలో 15 రోజుల పాటు ప్రకాశంలో క్షీణత పొందుతాడు.
- పౌరానిక సంప్రదాయాల ప్రకారం చంద్రుడు బంగారంతో సోమనాథ్ ఆలయాన్ని నిర్మించాడు. ఇదే దేవాలయాన్ని రావణుడు వెండితో భగవాన్ శ్రీకృష్ణుడు గంధపు చెక్కతో, భీమదేవుడు రాతితో పునర్నిర్మించారని విశ్వసిస్తారు.

**23. కింది వాటిలో ఏ నిర్మాణాన్ని 'వైట్ పగోడా' అని పిలుస్తారు?**
ఎ) కోణార్క్ దేవాలయం
బి) జగన్నాథ దేవాలయం
సి) కైలాస దేవాలయం
డి) బద్రీనాథ్ దేవాలయం
**సమాధానం: (బి) జగన్నాథ దేవాలయం**

**వివరణ:** జగన్నాథ దేవాలయం 12వ శతాబ్దపు హిందూ పుణ్యక్షేత్రం. ఇది విష్ణు స్వరూపమైన జగన్నాథునికి అంకితం చేయబడింది.
- ఎక్కడ ఉంది: పూరి, ఒడిశా
- నిర్మించినవారు: 12వ శతాబ్దంలో తూర్పు గాంగుల రాజ వంశానికి చెందిన మొదటి రాజు అనంతవర్మన్ చోడగాంగ.
- ఇది హిందూ మతంలోని అత్యంత ముఖ్యమైన క్షేత్రాల్లో ఒకటి. దీన్ని 'వైట్ పగోడా' అని కూడా పిలుస్తారు. కోణార్క్ టెంపుల్ దాని ముదురు రంగు కారణంగా 'బ్లాక్ పగోడా' అని పిలువబడుతుంది.
- ఈ దేవాలయం ఇసుకరాయి, గ్రానైట్‌తో నిర్మించిన భారీ నిర్మాణం. ఇది రెండు భాగాలుగా విభజించబడింది. జగమోహన్ లేదా ప్రేక్షకుల హాలు, గర్భగృహ లేదా గర్భగుడి. ఇది కళింగ నిర్మాణ శైలిలో నిర్మించారు.
- ఈ ఆలయం ఏటా జూలై లేదా ఆగస్టులో జరిగే రథయాత్రకు ప్రసిద్ధి చెందింది.

కె.భాస్కర్ గుప్తా
హైదరాబాద్



**విద్య, ఉద్యోగ సమాచారం**

## ఈసీఐఎల్‌లో...

**హైదరాబాద్‌లోని ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- మొత్తం ఖాళీలు: 61
- పోస్టులు: ప్రాజెక్ట్ ఇంజినీర్, టెక్నికల్ ఆఫీసర్, ఆఫీసర్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఇంజినీర్, అసిస్టెంట్ ఇంజినీర్
- ఇంటర్వ్యూ తేదీలు: నవంబర్ 5-11 మధ్య
- వెబ్‌సైట్: https://www.ecil.co.in

## ఎంబీఏ ప్రవేశాలు

**2024-25 విద్యాసంవత్సరానికిగాను ఎంబీఏలో ప్రవేశాల కోసం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రకటన విడుదల చేసింది.**
- ప్రోగ్రామ్: మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎంబీఏ)
- అర్హతలు: కనీసం 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
- ఎంపిక: ఐసెట్ ర్యాంక్ లేదా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ నిర్వహించే ప్రవేశ పరీక్ష ద్వారా
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: నవంబర్ 8
- ప్రవేశ పరీక్ష తేదీ: నవంబర్ 9
- వెబ్‌సైట్: https://www.braouonline.in

## ఎయిర్ ఇండియాలో...

**ఎయిర్ ఇండియా ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్ లిమిటెడ్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- మొత్తం ఖాళీలు: 13
- పోస్టులు: జూనియర్ ఆఫీసర్-కస్టమర్ సర్వీస్, ర్యాంప్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్, యుటిలిటీ ఏజెంట్ కమ్ ర్యాంప్ డ్రైవర్
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- ఇంటర్వ్యూ తేదీలు: నవంబర్ 11, 12
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- ఇంటర్వ్యూ ప్రదేశాలు: విజయవాడ
- వెబ్‌సైట్: https://www.aiasl.in

## ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం
- గ్రూప్స్ ప్రత్యేకం : ఉద్యమ చరిత్ర, చరిత్ర బిట్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# ఒక్క పైసా వెలతో కేశవ చంద్రసేన్ నడిపిన పత్రిక ఏది?

**పోటీ పరీక్షల ప్రత్యేకం**
**చరిత్ర బిట్స్**

**ఆధునిక భారతదేశ చరిత్ర**

**అక్టోబర్ 31 తరువాయి**



**సాంఘిక, సాంస్కృతిక ఉద్యమాలు**

**201. కింది వాక్యాల్లో సరైనది గుర్తించండి.**
1. 19వ శతాబ్దం ఆరంభంలో సతీసహగమనం, బాల్యవివాహాలు, మతపరమైన కర్మకాండలు, బలులు వంటి అనేక మూఢ విశ్వాసాలు రాజ్యమేలుతుండేవి. వీటికి వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి చేసిన ఉద్యమాలనే సాంఘిక, సాంస్కృతిక పునరుజ్జీవన ఉద్యమాలు అంటారు
2. దేశంలో మొదటిగా సాంఘిక, మత సంస్కరణోద్యమాలు బెంగాల్‌లో ప్రారంభమయ్యాయి
3. భారతదేశ సంస్కృతి అధ్యయనం కోసం 1784లో సర్ విలియమ్ జోన్స్ కలకత్తాలో ఏషియాటిక్ సొసైటీ ఆఫ్ బెంగాల్‌ను ఏర్పాటు చేశారు
ఎ) 1 బి) 1, 2
సి) 1, 2, 3 డి) 3

**202. నవయుగ వైతాళికులు, భారత పునరుజ్జీవనోద్యమ పితామహుడు బిరుదులతో పేరుగాంచిన వారు?**
ఎ) మహాత్మాగాంధీ
బి) సురేంద్రనాథ్ బెనర్జీ
సి) రాజా రామ్మోహన్ రాయ్
డి) అనీబీసెంట్

**203. దేశంలో సాంఘిక, సాంస్కృతిక పునరుజ్జీవన ఉద్యమాన్ని ప్రారంభించిన మొదటి వ్యక్తి ఎవరు?**
ఎ) లార్డ్ మెకాలే
బి) విలియం బెంటిక్
సి) వివేకానంద
డి) రాజారామ్మోహన్ రాయ్

**204. కింది రెండు వాక్యాల్లో సరైన జవాబును గుర్తించండి.**
ప్రతిపాదన (ఎ)-భారత్‌లో పాశ్చాత్య విద్యా విధానానికి ఆద్యుడిగా రామ్మోహన్ రాయ్‌ని పిలుస్తారు
కారణం (ఆర్) - లార్డ్ మెకాలే దేశంలో పాశ్చాత్య విద్యావిధానం ప్రవేశపెట్టడానికి రాజా రామ్మోహన్ రాయ్ ప్రోద్బలమే ప్రధాన కారణం
ఎ) (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ
బి) (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ కాదు
సి) (ఎ) సరైనది, (ఆర్) సరైనది కాదు
డి) (ఎ) సరైనది కాదు, (ఆర్) సరైనది

**205. రాజారామ్మోహన్ రాయ్ అత్యధికంగా ఏ దురాచారానికి వ్యతిరేకంగా పోరాడాడు?**
ఎ) మత క్రతువులు, బలులు
బి) కన్యాశుల్కం
సి) విగ్రహారాధన
డి) సతీసహగమనం

**206. 19వ శతాబ్దంలో నాలుగు ముఖ్యమైన సంస్కరణోద్యమాలు జరిగాయి. వాటికి సంబంధించి కింద జతల్లో సరికాని జతను గుర్తించండి.**
ఎ) రామకృష్ణ మిషన్ : స్వామి వివేకానంద
బి) ప్రార్థనా సమాజం : జ్యోతిరావ్ గోవిందనాథ్ పూలే
సి) బ్రహ్మ సమాజం : రాజా రామ్మోహన్ రాయ్
డి) ఆర్య సమాజం : స్వామి దయానంద సరస్వతి

**207. వితంతు పునర్వివాహ చట్టాన్ని ఆమోదించిన గవర్నర్ జనరల్?**
ఎ) లార్డ్ డల్హౌసీ
బి) లార్డ్ కానింగ్
సి) లార్డ్ విలియం బెంటిక్
డి) లార్డ్ మెకాలే

**208. ఆంధ్ర దేశంలో మొదటి వితంతు వివాహాన్ని ఎవరు నిర్వహించారు?**
ఎ) గురజాడ అప్పారావు
బి) రఘుపతి వెంకటరత్నం నాయుడు
సి) కందుకూరి వీరేశలింగం
డి) త్రిపురనేని రామస్వామి

**209. దేవేంద్రనాథ్ స్థాపించిన వేదాంత మాస పత్రిక ఏ సిద్ధాంతాలను ప్రబోధించేది?**
ఎ) ఆర్య సమాజ సిద్ధాంతాలు
బి) బ్రహ్మ సమాజ సిద్ధాంతాలు
సి) వైదిక కర్మ సిద్ధాంతాలు
డి) హిందుత్వ మత సిద్ధాంతాలు

**210. కింది ఉద్యమ బోధనలను సరిగా జతచేయండి.**
1. రామకృష్ణ మిషన్ ఎ. ఏకేశ్వరోపాసన
2. బ్రహ్మ సమాజం బి. మానవ సేవ
3. ఆర్య సమాజం సి. విశ్వమానవ సౌభ్రాతృత్వం
4. దివ్య జ్ఞాన సమాజం డి. వేదాలకు తరలిపొండి
ఎ) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
బి) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
సి) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
డి) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి

**211. శుద్ధి ఉద్యమాన్ని ప్రారంభించన సమాజం?**
ఎ) బ్రహ్మ సమాజం
బి) ఆర్య సమాజం
సి) దివ్యజ్ఞాన సమాజం
డి) హిందూ సమాజం

**212. బ్రిటిష్ ఇండియాలో క్రైస్తవ మిషనరీలకు మతప్రచారం చేసుకోవడానికి అనుమతి ఇచ్చిన చట్టం?**
ఎ) పిట్స్ ఇండియా చట్టం
బి) చార్టర్ చట్టం 1793
సి) చార్టర్ చట్టం 1813
డి) రెగ్యులేటింగ్ చట్టం 1773

**213. కింది వాక్యాల్లో సరికాని వాక్యాన్ని గుర్తించండి.**
ఎ) బ్రిటిష్ వారు 'విభజించి పాలించు' పద్ధతిని అనుసరించి దేశాన్ని హస్తగతం చేసుకోగలిగారు
బి) భారత్‌లో మత సాంఘిక రంగాల్లో జరిగిన సంస్కరణోద్యమాలకే 'పునరుజ్జీవనోద్యమం' అని పేరు
సి) సాంస్కృతిక పునరుజ్జీవనోద్యమమే భారతీయుల్లో జాతీయ వాదానికి పునాది వేసింది
డి) రాజా రామ్మోహన్ రాయ్ బ్రిటిష్ వారి పాశ్చాత్య విద్యా విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకించాడు

**214. సమాజాలు వాటికి సంబంధించిన వ్యక్తులను సరిగా జత చేయండి.**
1. ప్రార్థనా సమాజం ఎ. స్వామీ దయానంద
2. బ్రహ్మ సమాజం బి. అనీ బీసెంట్
3. ఆర్య సమాజం సి. ఆత్మారాం పాండురంగ
4. దివ్యజ్ఞాన సమాజం డి. రాజారామ్మోహన్ రాయ్
ఎ) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
బి) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
సి) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
డి) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి

**215. 19వ శతాబ్దం ప్రారంభ కాలంలో బెంగాల్, పర్షియా, హిందీ, ఆంగ్ల భాషల్లో వెలువడిన వార్త పత్రిక ?**
ఎ) బ్రాహ్మణ్ సేవధి
బి) బంగ దూత
సి) మిరాత్ ఉల్ అక్బర్
డి) సంవాద కౌముది

**216. రాజా రామ్మోహన్ రాయ్ ఏ ప్రాంతానికి చెందిన వారు?**
ఎ) ఉత్తర ప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) పశ్చిమ బెంగాల్ డి) ఒడిశా

**217. రాజా రామ్మోహన్ రాయ్‌కు సంబంధించి కింది వాక్యాల్లో సరైన వాక్యాలను గుర్తించండి.**
1. 1825లో రామ్మోహన్ రాయ్ కలకత్తాలో వేదాంత కళాశాలను స్థాపించి వేదాంతాన్ని బెంగాలీ భాషలోకి అనువదించాడు
2. 1829, డిసెంబర్ 4న విలియం బెంటిక్ సహకారంతో సతీసహగమన దురాచారాన్ని రద్దు చేయించాడు
3. రాజా రామ్మోహన్ రాయ్ అనంతరం బ్రహ్మ సమాజ బాధ్యతలను దేవేంద్రనాథ్ ఠాగూర్, కేశవ్ చంద్రసేన్‌లు స్వీకరించారు
ఎ) 1 బి) 2
సి) 1, 2, 3 డి) 3

**218. 1815లో స్థాపితమైన 'ఆత్మీయ సభ' కాలక్రమేణ ఏ సమాజంగా మార్పు చెందింది?**
ఎ) ఆర్య సమాజం
బి) బ్రహ్మ సమాజం
సి) దివ్య సమాజం
డి) ప్రార్థనా సమాజం

**219. రామ్మోహన్ రాయ్ ప్రచురించిన 'బ్రాహ్మణ్ సేవధి' పత్రిక ఏ మతంలోని లోపాలను ఎత్తి చూపేది?**
ఎ) క్రైస్తవ బి) ముస్లిం
సి) హిందూ డి) జైన

**220. మత క్రతువులకు వ్యతిరేకమైన బ్రహ్మ సమాజ సూత్రాలను అనుసరించి తన తండ్రి అంత్య సంస్కారాలను తిరస్కరించిన వారు?**
ఎ) రవీంద్ర నాథ్ ఠాగూర్
బి) వివేకానంద
సి) దేవేంద్రనాథ్ ఠాగూర్
డి) ద్వారకానాథ్ ఠాగూర్

**221. వ్యక్తులు వారికి సంబంధించి అంశాలను జతపరచండి.**
1. రాజారామ్మోహన్ రాయ్ ఎ. తత్వబోధిని సభ
2. దేవేంద్రనాథ్ ఠాగూర్ బి. ఆత్మీయ సభ
3. కేశవ చంద్రసేన్ సి. ది హిందూ ఫ్యామిలీ ఫండ్
4. ఈశ్వర చంద్ర విద్యాసాగర్ డి. సంఘత్ సభ
ఎ) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
బి) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
సి) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
డి) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి

**222. బ్రహ్మసమాజ సూత్రాలను క్రోడీకరించి 'బ్రహ్మ ధర్మం' అనే గ్రంథాన్ని రచించిన వారు?**
ఎ) రాజా రామ్మోహన్ రాయ్
బి) రఘుపతి వెంకటరత్నం నాయుడు
సి) దేవేంద్రనాథ్ ఠాగూర్
డి) కేశవచంద్ర సేన్

**223. కేశవచంద్రసేన్ మరణంపై 'భారత సమాజం ఒక విలువైన కుమారుడిని కోల్పోయింది' అని వాఖ్యానించినవారు?**
ఎ) మ్యాక్స్ ముల్లర్
బి) ఆత్మారాం పాండురంగ
సి) జేమ్స్ లాంగ్
డి) పై ఎవరూ కాదు

**224. ఆంధ్రప్రదేశ్‌లో బ్రహ్మ సమాజాన్ని వ్యాప్తి చేసింది ఎవరు?**
ఎ) గురజాడ అప్పారావు
బి) రఘుపతి వెంకటరత్నం నాయుడు
సి) శ్రీధరలు నాయుడు
డి) పై ఎవరూ కాదు

**225. ఒక్క పైసా వెలతో కేశవ చంద్రసేన్ నడిపిన పత్రిక ఏది?**
ఎ) సులభ్ సమాచార్
బి) సంవాద కౌముది
సి) బంగ దూత
డి) తత్వ బోధిని

**226. కింది వాక్యాల్లో సరైనది గుర్తించండి.**
ప్రతిపాదన (ఎ) : 1866లో బ్రహ్మ సమాజం 'ఆది బ్రహ్మ సమాజం', 'భారతీయ బ్రహ్మ సమాజం' అనే రెండు శాఖలుగా విడిపోయింది
కారణం (ఆర్) : దేవేంద్రనాథ్ ఠాగూర్, కేశవ చంద్ర సేన్ మధ్య ఏర్పడిన భేదాభిప్రాయాల కారణంగా బ్రహ్మ సమాజం రెండుగా చీలిపోయింది
ఎ) (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ
బి) (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైనది కాదు
సి) (ఎ) సరైనది, (ఆర్) సరైనది కాదు
డి) (ఎ) సరైనది కాదు, (ఆర్) సరైన వివరణ

**227. ఎవరి కృషి ఫలితంగా 1872లో బ్రిటిష్ ప్రభుత్వం స్త్రీ, పురుషుల కనీస వివాహ వయస్సు నిర్ధారిస్తూ మ్యారేజ్ యాక్ట్ తీసుకువచ్చింది?**
ఎ) స్వామి దయానంద సరస్వతి
బి) దేవేంద్రనాథ్ ఠాగూర్
సి) కేశవచంద్ర సేన్
డి) మహాత్మాగాంధీ

**228. హైదరాబాద్‌లో బ్రహ్మసమాజ్ శాఖను ఏర్పాటు చేసిందెవరు?**
ఎ) దయానంద సరస్వతి
బి) ప్రకాశం పంతులు
సి) రఘుపతి వెంకటరత్నం నాయుడు
డి) కందుకూరి విరేశలింగం

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 201.సి | 202.సి | 203.డి | 204.ఎ |
| 205.డి | 206.బి | 207.ఎ | 208.సి |
| 209.బి | 210.డి | 211.బి | 212.సి |
| 213.డి | 214.ఎ | 215.బి | 216.సి |
| 217.సి | 218.బి | 219.ఎ | 220.సి |
| 221.డి | 222.సి | 223.ఎ | 224.బి |
| 225.ఎ | 226.ఎ | 227.సి | 228.సి |

సత్యప్రకాశ్
ఏకేఆర్ స్టడీసర్కిల్
వికారాబాద్